దిన పత్రిక తొలి సమయం

ఆదివారం । 24 । మే । 2026

## వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపాదికన కొనుగోలు చేయాలి



**తొలి సమయం పెబ్బేరు మే 23**

తెలంగాణ రైతాంగ సమితి. పెబ్బేరు మండలం కేంద్రం లో వరి కొనుగోలు కేంద్రంలో రైతుల నిరసన తెలియజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం వచ్చి 2 నెలలు అవుతున్న పెబ్బేరు మార్కెట్ యార్డులో కొనుగోలు చేయడం లేదు.కొనుగోలు కేంద్రం లో లావు,(దొడ్డు రకం) సన్న రకం వడ్లు ఎండబెట్టి కుప్పలు కుప్పలు గా పోసుకున్నారు. తాలు, తేమ, లారీల తదితర సమస్యల కొరత పేరుతో కొనుగోలు చేయడం లేదు రైతులు రోజు వడ్ల కుప్పల దగ్గర పడి కాపులు కాస్తున్నారు.వరి కొనుగోలు ఆలస్యం జరిగితే అకాల వర్షాలు పడితే ఎండిన ధాన్యం తడిసి కొట్టుకు పోయే ప్రమాదం ఉన్నది అని రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఈ రకంగా ఆందోళన చెంది రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 20 మంది రైతులు చనిపోయారు.రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయనందున వరికుప్పల దగ్గరే రైతులు ఉంటే ఇతర రకరకాల సమస్యలతో పాటు ఖరీఫ్ సీజన్మొదలవుతున్నది, ఖరీఫ్ కు భూమి చదును చేయడం, పెట్టుబడి ఖర్చులు, తదితర సమస్యల పరిష్కారం కొరకు పనిచేయాల్సి ఉంటుంది ఈ మొత్తం సమస్యలను పక్కన పెట్టి ప్రస్తుతం వరికుప్పల దగ్గరే రైతులు పడి కాపులు కాస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపాదికన కొనుగోలు చేయాలని తెలంగాణ రైతాంగ సమితి డిమాండ్ చేస్తున్నది. నిరసన కార్యక్రమంలో రామకృష్ణ, బలరాం,రామన్న మరియు పెబ్బేరు రైతులు పాల్గొన్నారు.

## రైతులను హరిగోస పెడుతున్న ప్రభుత్వం







**తొలి సమయం, వనపర్తి మే23**

మన్ను తిని మాణిక్యాలు పండించిన రైతులను మట్టుపెడుతున్న రేవంత్. నోటికాడికి వచ్చిన ధాన్యం నీటి పాలుఅవుతుంటే కన్నీటిపర్యంతం అవుతున్న రైతన్నలు.తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్. నందిమల్ల.అశోక్ జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్. కె.సి.ఆర్ ముందు చూపుతో సమృద్ధిగా దిగుబడి సాధించిన రైతన్నకు ప్రభుత్వ నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కాక రోజుల తరబడి వేచి చూస్తున్న ఉపశమనం లేకపోగా అకాలవర్షాలకు కళ్లెదుటే తమ ధాన్యం నీళ్ల పాలు అవుతుంటే కన్నీటి పర్యంతం అవుతున్న మహిళా రైతులను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది.మార్కెట్ కు తీసుకొచ్చిన వరి, మక్కలు పాలకుల, అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులు ఆత్మ హత్యలకు పాల్పడబో తున్నారు.తడిసిన వరి మొక్కజొన్న ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని నందిమల్ల. అశోక్ డిమాండ్ చేశారు.రైతు భరోసా ఇవ్వకున్నా,కరెంటు కోతలు విధించిన,యూరియా సకాలములో ఇవ్వకున్నా అష్ట కష్టాలు పడి పండించిన పంటలు కొనుగోలు చేయ కుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అశోక్ దుయ్యబ ట్టారు.రేపటి నుండి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యములో అలుపెరుగని పోరాటానికి సిద్ధపడుతామని నందిమల్ల.అశోక్ హెచ్చరించారు. నందిమల్ల అశోక్జిల్లా మీడియా కన్వీనర్

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**తొలి సమయం పెబ్బేరు మే 23**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్రంగా గాయపడిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన చిన్న హనుమంతు అనే వ్యక్తి పెబ్బేరు పట్టణంలోని బస్టాండ్ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది ఈ ప్రమాదంలో హనుమంతు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ లో వనపర్తి ఏరియా హాస్పిటల్ కు తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన శాలివాహన సంఘ సభ్యులు




**తొలి సమయం శ్రీరంగాపూర్ మే 23**

శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో కుమ్మరి బొడ్డుపల్లి నాగన్న గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మృతి చెందడం జరిగింది ఈ విషయాన్ని తెలుసుకున్న శాలివాహన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులు మరియు శాలివాహన సంఘ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది